# వెంగళప్ప పరిశోధన

విజ్ఞప్తి: శ్రీ వెర్రిబాగుల వెంగళప్పగారు వారు యిటీవల కనిపెట్టి విషయంపై యీరోజు సాయంత్రం అయిదుగంటలకు నందనోద్యానం అనే నామాంతరంగల సుబ్బారాయుడు పార్కులో బహిరంగంగా ఉపన్యసిస్తారు గనుక పురజనులందరూ విచ్చేయ ప్రార్థన.

ఇట్లు
కార్యదర్శి,
పునరుద్ధరణ సంఘం.

వేసవికాలం అప్పుడే ప్రవేశించిందేమో ప్రాణం కాస్త చల్లగాలికి తహతహ పడుతోంది. పార్కుకు వెళితే గాలి బాగా వేస్తుందిగాని ఆ సుఖం ఘ్రాణేంద్రియం లేనివాడికి లేక ఉన్నా పని చెయ్యనివాడికి నూటికి నూరుపాళ్లూ లేకపోయినా కొంతయినా ఉండకపోదు. కాని పంచేంద్రియాలూ కాస్త సరియైనస్థితిలో ఉన్నవాడు మాత్రం ఆ పార్కు చుట్టూ ఉన్న కుళ్లు కాలువల కంపుకీ, కాలువలలోంచి వచ్చి దండయాత్ర జరిపే దోమలకీ ఎవరిమాట ఎలా ఉన్నా నాకు మాత్రం తట్టుకుందికి దమ్ములేదు. అయినా ఆ విజ్ఞప్తి చూసేసరికి ఏదో ప్రత్యేకత కనుపించింది—వెంగళప్పగారి ఉపన్యాసం అనగానే సాక్షిలో ఉన్మత్తుని ఉపన్యాసాలు జ్ఞప్తికి వచ్చాయి. వెంగళప్పకీ, ఉన్మత్తుడికీ సామ్యం ఉన్నా లేకపోయినా యింతకీ వెంగళప్ప కనిపెట్టినవిషయం ఏమిటో తెలుసుకోవాలని బయలుదేరాను.

నేను వెళ్లేసరికి వెంగళప్పగారు ఉపన్యాసం ప్రారంభించారు. శ్రోతలు పాతికముప్పై కన్న ఎక్కువ ఉండరు. అంత తక్కువ మంది ఉన్నందుకు లెక్కపెట్టి సరిగ్గా ఎందరు హాజరయ్యారో పాఠకులకు చెప్పవలసిన బాధ్యత నాకు ఉంది. కాని మరిచిపోయినందుకు క్షమించండి.

"......నేను చాలా అదృష్టవంతుణ్ణి. బహిరంగసభకి జనం ఎంత తక్కువ వస్తే అంత సంతోషం నాకు. జనం ఎక్కువగా వస్తే ఏముంది చెప్పండి. ఉపన్యాసకుణ్ణి చెప్పనివ్వరు. వాళ్లు ఊరుకోరు. ఒకటే గొడవ. కిచకిచలూ, పకపకలూ, వ్యాఖ్యానాలూ, వెక్కిరింపులూ, గడబిడలూ, వోడబిడలూ, యీలవేతలూ, పిల్లికూతలూ, అబ్బబ్బ...వాళ్లు వినరు, ప్రక్కవాళ్లని విననివ్వరు. అందుచాత నేను అటువంటి ప్రమాదం లేనందుకు చాలా సంతోషిస్తున్నాను....

"ఇటీవల మీరందరూ చాలా మార్పులు గమనించారు. వాటిలో ముఖ్యమైనవి రెండూ మీకు తెలుసు—

'నాకు తెలీదు చెప్పండి వెంగళప్పగారూ' ఒక శ్రోత.

"ఓ బ్రహ్మానందంగా చెపుతా. శ్రోతలు కోరినదానిని చెప్పడంకన్న బ్రహ్మానందమైనది మరొకటి ఏమిటుంటుంది ఉపన్యాసకుడికి...చెప్తాను కాయనా సావధానంగా విను...."

"నయాపైసాలూ, శాలివాహన శకం ప్రకారం పంచాంగం మారిపోవడం" మరో శ్రోత.

కరెక్ట్. మీరు సరిగ్గా చెప్పారు. చాలా మంది ఉపన్యాసకులకి తెలివైన శ్రోతలు దొరకరు. కాని నాకు అటువంటి దురదృష్టము పట్టలేదు. సోదరులారా! ఈ మార్పుల వల్ల మీకు కంగారుగా ఉండవచ్చు. కంగారే ఏమిటి, తగవులుకూడా వస్తున్నాయి. యీ

## హూ భా

రోజునే నేను స్వయంగా చూసిన రెండు విషయాలు వివరిస్తాను—

ఉదయం ఒక కార్యాలయానికి వెళ్లాను. ఆఫీసు యజమాని గుమాస్తాను పిలిచి ఇవాళ ఎంత తారీకని అడిగాడు. ఆ గుమాస్తా అదృష్టము కాస్త వక్రించడంవల్ల ఆరోజు తారీకు గుర్తుకురాక గోడనున్న క్యాలండరు చూసి, అందులో శాలివాహన శకం ప్రకారం వేసిన తేదీలు పెద్ద అంకెలతోనూ, యింగ్లీషు తేదీలు చిన్న అంకెలతోను అచ్చువెయ్యబడి ఉండడంనుంచి శాలివాహనశకం తేదిని ఇంగ్లీషు తేదీక్రింద తకీమని చెప్పడం—ఆఫీసు యజమానికి తపీమని కోపంవచ్చి, ఫూల్, బ్లాక్‌హెడ్ అని ఆశీర్వచనాలు ప్రారంభించడం జరిగింది, అప్పటికి అతనికి సరియైన తారీకు జ్ఞప్తికి వచ్చేసింది కామోసు.

బంగ్రోతుని నమ్మని ఒక ఛోటా ఆఫీసరు కూరలు కొనుక్కుందికి తనే స్వయంగా బజారుకు బయలుదేరి తనకు కావలసిన కూరగాయలు తీసుకుని, డబ్బు నయాపైసాల్లో యివ్వబోతే, ఆ కూరలమ్మే రెల్లి ముసలిది నయాపైసాలు పుచ్చుకుందికి నిరాకరిస్తే, యీ ఛోటా ఆఫీసరు అలా నయాపైసాలు పుచ్చుకోకపోతే వచ్చే ప్రమాదాన్ని ఉపన్యాసం క్రింద వెళ్ళబోస్తూంటే, పదిమంది చేరటం, అమాంతంగా రెల్లిముసలమ్మకు కోపము వచ్చి ఛోటా ఆఫీసరు చేతిలోని సంచీని లాక్కుని కూరగాయల్ని గంపలో వేసుకుని నాలుగు ఆశీర్వచనాలతో కాళీసంచీని అతని ముఖంమీదికి విసరడం, నలుగురూ నవ్వడం, అతను లోలోపల ఏడవడం, ఇదంతా నేను ప్రత్యక్షంగా ఒక ప్రేక్షకుణ్ణై చూడటం ఒక గంటక్రితమే జరిగింది. చూశారా సోదరులారా! యింకా గమ్మత్తు; రెండణాలక్రింద మనం యిస్తే పదమూడు నయాపైసాలు, మనకెవరయినా యిస్తే పన్నెండు నయాపైసాలు. ఏ అణాలకి ఎన్ని నయాపైసాలని ఎవరయినా అడిగితే దిక్కులు చూడాలి. ఇది పరిస్థితి. కాలం మారిపోయింది. నాణెం మారిపోయింది. భూమి గుండ్రంగా వుందో బల్లపరుపుగా వుందో తెలియదు కాబట్టి, ఇక దిక్కులు కూడా తెలియవు కాబట్టి—ఒక ఇంగ్లీషు తేదీల క్యాలండరూ, ఒక శాలివాహన శకం క్యాలండరూ, యీ రెండూ కలిపి వేసిన మొత్తం క్యాలండరూ, నయాపైసాల జంత్రీ, అట్లాసూ, మేగ్నటిక్ కంపాసూ లేనిదే ఇక ఎవరూ వీధిలోనికి బయలుదేరకండి..."

"ఇదేనా మీరు కనిపెట్టిన విషయం" ఒక శ్రోత

"కాదు కాదు...అది చెప్తున్నాను—ఇదంతా చూస్తూంటే నాకూ ఒక కొత్త ఆలోచన తట్టింది. మనం ఇప్పుడు అనుసరిస్తున్న కాలమానం రాత్రి పన్నెండు గంటలతో ప్రారంభం అవుతోంది. ఇది పాశ్చాత్య సాంప్రదాయం. మన హిందూదేశానికి కాలమానం సూర్యోదయంతో ప్రారంభం అవుతుంది. మనం కొత్త కాలమానం ప్రారంభిద్దాం. మనకు సరాసరి సూర్యోదయం ఆరు గంటలకి అవుతుంది. అప్పుడు సరిగ్గా పన్నెండు గంటలుగా మీ వాచీలు దిద్దుకోండి. ఇందువల్ల మీకేం ప్రమాదం లేదు. ఇప్పుడు మీ వాచీలలో ఆరుగంటలయి వుంటుంది నా కొత్తలెక్క ప్రకారం ఇప్పుడు సాయంత్రం పన్నెండు గంటలు..."

"చాల్ చాల్లేవయ్యా! మహా గొప్పది

# వెదకబోయిన తీగ

ప్రియ వనజకు గుంటూరు.

అంతా క్షేమమే. నేను ఎప్పుడూ నిన్ను గురించే ఆలోచిస్తుంటాను. ఎన్నో మనస్తత్వ శాస్త్రాలు చదివాను, వ్యక్తుల మనస్తత్వం గూర్చి నాకు బాగా తెలుసు కాని ఈనాటికీ నీ మనస్తత్వం నాకేమీ బోధపడలేదు. రోజూ నీ విషయమే ఆలోచిస్తుంటాను ఎప్పుడూ నీ మనస్సుగురించే చర్చించుకుంటాను—కాని అంతా అగమ్యగోచరంగా ఉంది. ఎన్నిసార్లు ప్రశ్నించినా మీ నాన్న, అమ్మగార్ల పేర్లు తెలుపకపోవటం నాకు చాలా వింతగా గోచరిస్తుంది. ఎన్నాళ్ళీ దాగుడుమూతలు? తొందరగా మా అన్నగారికి చెబుదామన్నా నీ వివరాలు పూర్తిగా నాకు తెలియవాయె! ఇకనైనా బాగా ఆలోచించుకుని వివరాలు తెల్పుతావని విశ్వసిస్తున్నాను. ప్రత్యేకంగా ఈవిషయం కొరకే జాబు వ్రాస్తున్నాను. ఇంతే సంగతులు.

నీ

శేఖర్ ...

* * *

ప్రియ శేఖర్‌కు,— విజయవాడ,

నీ జాబు చేరింది అంతా క్షేమమే. ప్రస్తుతం నా పూర్తి వివరాలగూర్చి మీరంతగా ఆతురత పడవద్దు. నావిషయం నీకు పూర్తిగా తెలుసు. ఇక మా నాన్నగారి చిరునామా కొరకు నీవింత తొందర పడటం దేనికి? ప్రస్తుతం మీ అన్నగారికీవిషయం మరుగు పర్చటం మంచిది. మనమెంత గుట్టుగా పోతే అంత మనకే మేలు. అనవసరంగా ఈ విషయం కొరకు గాభరా పడకండి. మళ్లీ మనమెప్పుడు కలసికొంటామో, ఆ తీయని ఘడియల గూర్చి ఆలోచించండి-ఇంతేసంగతులు.

మీ

వనజాక్షి.

* * *

ప్రియ వనజకు,— గుంటూరు.

వనజా...ఈ ఉత్తరం వ్రాసేటప్పుడు పూర్తిగా నీగురించి ఆలోచిస్తూ వ్రాస్తున్నాను. కాని ఎంత ఆలోచించినా కనబడేది ఒక్కటే మార్గం. అది "నిదానమే ప్రధానం." కొంచెం నిదానిద్దామనుకుంటాను కాని అది అంత తేలికగా అయ్యే పనిలా కనపడలా నాకు. దాదాపుగా మనం విడిపోయి రెండు వారాలు కావస్తుంది. రోజూ నీగురించే మధుర స్వప్నాలు... అబ్బా...వర్ణించాలంటే కాగితాలు చాలవు. అది కాకపోయినా ఈ ఉత్తరం ఎవరిచేతిలో పడుతుందోనని నీభయం. అంతభయం పనికి రాదు. పిరికిదానా! ధైర్యంగా వుండు. మనల్నెవరూ వేరు చేయలేరు. మనమిద్దరం ఒకరికొరకొకరం జన్మించామన్నమాట మరచిపోకు—ప్రళయం వచ్చినా, భూమి బ్రద్దలయినా, ఆకాశం విరిగినా, మనల్ని వేరు చేయలేదు.

## "దత్తశ్రీ"

ఈ పాడు లోకంలో చవటలు చేరి 'ప్రియుడు' అన్న పదానికి అర్థం చవట అని కొడెకూశారు. వాళ్లు ఒకొక్కళ్లుగా ఎదురైతే ఏం చేసేవాణ్ణో నీకే తెలుసు. అందరు ప్రియుళ్లు మాటలతో మోసం చేస్తున్నట్లు నిన్నుగూడా మోసం చేస్తున్నాననుకోకు. చేతలతో తప్పక ఈ కార్యం సాధించి లోకానికి మరో నమ్మకం తప్పక కల్గిస్తాను. ఇప్పటికే భారతం అయింది. ఇక ఉంటా. త్వరగా జవాబు వ్రాయి. ఇంతే సంగతులు.

నీ

శేఖరం

* * *

ప్రియ శేఖర్‌కు,— విజయవాడ.

ఇక్కడ పరిస్థితులు ప్రస్తుతం బాగానే వున్నాయి. మీ రావుత్తరం ఏ శుభ ఘడియన వ్రాశారోగాని, మా యింటి ప్యూను నా అడ్రసుది నాకిచ్చాడు. కవరుచించి కాగితం తీసి రెండు లైన్లు చదివానో లేదో! ఎక్కణ్ణించి వచ్చిందో మా చెల్లి "ఏమేవ్ బావ వ్రాశాడా" అంటూ దీర్ఘంతీసి "అమ్మని పిలవనా" అంది. దాన్ని బ్రతిమాలి ఊరుకోపెట్టేటప్పటికి తలప్రాణం తోక్కొచ్చింది. ఇంతకీ మీరు వ్రాసిన ఆ నీలం కాయితం చేసిందీ పనంతా. అదలా వుంచండి! మీరు మీ నిజాయితీ గురించి కొశారే దాన్లో చాలా ఘాటయిన మాటలు పడ్డాయి. నిజంగా అంత నిజాయితీపరులేమో చూస్తాగా? ప్రత్యేకంగా యింకేమి సంగతులు లేవు, ఇక వుంటా!

మీ

వనజాక్షి.

* * *

ఒంగోలు.

ప్రియమైన తమ్మునికి—,

నీ అన్న ప్రభాకరం వ్రాయున దేమనగా ఇక్కడ అంతా క్షేమమే, మీ వదినా పిల్లలూ అంతా బాగానే ఉన్నారు, రామం ఎప్పుడూ "బాబాయి ఎప్పడొస్తాడే అమ్మా?" అని అనుకుంటుంటాడు. నీ వక్కడ బాబాయి వాళ్లింటివద్ది ఉంటున్నట్లు వ్రాశావు. శెలవుల్లో గూడా అక్కడే ఎందుకు ఇక్కడకు రాక. వాళ్లసలే మంచి మనుషులు కారు, నీదా మాటపడే గుణం కాదాయె. ఎందుకు అనవసరపు తగాదాలు? వీలయినంత త్వరగా రావటానికి ప్రయత్నించు, అది అలా ఉంచి నేనీ మధ్య ఒక క్రొత్త వార్త విన్నాను. నీవు ఒక అమ్మాయిని ప్రేమించి ఉత్తరాలు జోరుగా వ్రాస్తున్నావట. మీ వ్యవహారం చాలా మట్టుకు ఒచ్చిందని విన్నాను. అదెంత నిజం? నిజమయితే పిచ్చి పిచ్చి వేషాలేయక ఇకనయినా ఆ అమ్మాయితో సంబంధం

కనిపెట్టేశావ్" ఒక క్రొత్త కూత.

"క్షమించండి శ్రమ యిచ్చినందుకు. నా ఉపన్యాసం అయిపోయింది. ఇక సెలవ్–"

నాకు బుర్ర పనిచెయ్యటం మానేసింది. నిజంగా దిక్కులు కనిపించడంలేదు. ఒక అట్లాసూ, మేగ్నటిక్ కంపాసూ ఉంటే బాగుణ్నేమో చేతిలో—యీ సాయంత్రం పన్నెండుగంటల వేళలో. ☆




మరియు హైదరాబాదు.